Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 135 | Tuesday 29.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 135 | మంగళవారం 29. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

ఓర్వకల్లులో...

## డ్రోన్ సిటీ ఏర్పాటు

విశాఖకు త్వరలో గూగుల్... సీఎం చంద్రబాబు ప్రకటన

అమరావతిలోని విట్ యూనివర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్‌పో హాజరైన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి అని చంద్రబాబు వెల్లడి

విశాఖను ఆర్థిక, తిరుపతిని ఆధ్యాత్మిక రాజధానిగా తీర్చిదిద్దే ప్రణాళిక

రాయలసీమలో స్టీల్ ప్లాంట్, నాలెడ్జ్ హబ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ రంగాలపై దృష్టి

: మేకిన్ ఇండియా కింద హార్డ్‌వేర్ రంగం అభివృద్ధి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** అమరావతిలోని విట్ యూనివర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్‌పో'లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం నూతన భవనాలు ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని వివరించారు. విశాఖపట్నం అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ, నగరానికి కొత్త విమానాశ్రయం, మెట్రో రైలు ప్రాజెక్టులను తీసుకువస్తామని చంద్రబాబు అన్నారు. త్వరలోనే టెక్నాలజీ దిగ్గజం మిగతా 2 లో

ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని...

## నిర్లక్ష్యం చేశారు..

: మంత్రి నిమ్మల విసుర్లు



పశ్చిమగోదావరి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మిగతా 2 లో

ఉగ్రదాడిపై నోటికొచ్చింది...

## మాట్లాడొద్దు..

పార్టీ నేతలకు కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలు



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** పహల్గాం ఉగ్రదాడిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ పార్టీ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉగ్రదాడి విషయంలో నేతలు గీత దాటొద్దని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదేశించారు. పార్టీ అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దేశ ప్రతిష్టకు వ్యతిరేకంగా ఎవరూ ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని సూచించారు. ఈ మేరకు పార్టీ నేతలు పలువురికి ఆదేశాలు జారీచేశారు. పహల్గాం దాడి దేశ ఐక్యత, సమగ్రతపై జరిగిన ప్రత్యక్ష దాడి అని అన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేసేందుకు కేంద్రంతో సహకరించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. పహల్గాం దాడి అనంతరం భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై తీసుకుంటున్న కఠిన చర్యలను కొందరు కాంగ్రెస్ నేతలు తప్పుబట్టడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత్‌ను కించపరిచేందుకు కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను పాకిస్థాన్ తమ మీడియాలో ప్రసారం చేసుకుంటోందని బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. శత్రువుల ముందు దేశాన్ని మిగతా 2 లో

చెత్త సేకరణకు...

## ప్రాధాన్యం

: మంత్రి నారాయణ



విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** చెత్త సేకరణకు మున్సిపల్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్, బిహేవియరల్ చేంజ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌నకు మంత్రి నారాయణ, కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో మిగతా 2 లో

అంగన్‌వాడీల ద్వారా కిషోర బాలికలకు...

## చిక్కీలు, చిరుధాన్యాల పట్టీలు

: మంత్రి సీతక్క



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల శాఖకు మిగతా 2 లో

ఫిషింగ్ హార్బర్ పనులు 57 శాతం...

## పూర్తయ్యాయి : మంత్రి

2026 మార్చి నాటికి బందరు ఫిషింగ్ హార్బర్ పనులను పూర్తి చేస్తాం

మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను పరిశీలించిన మంత్రులు

2026 మార్చి నాటికి హార్బర్ పూర్తి లక్ష్యమని మంత్రి జనార్దన్



మచిలీపట్నం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** 2026, మార్చి నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి..ప్రజలకు అంకితం చేస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితిని వరుసగా రెండో సారి పొడిగించామని ఆయన తెలిపారు. సోమవారం మచిలీపట్నంలోని ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పరిశీలించారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఈ హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు మిగతా 2 లో

కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న...

## తెలంగాణ ప్రజలు

: తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన రజతోత్సవ సభకు లక్షలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఊహించిన దాని కంటే గొప్పగా బీఆర్ఎస్ పార్టీ సభ జరిగిందన్నారు. సభ విజయవంతం కావడానికి కృషి చేసిన జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, కార్పొరేటర్లు, మాజీ చైర్మన్లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**ఫుల్ జోష్.. :** గులాబీ పార్టీలో నూతనోత్సాహం ఉరుకలేస్తున్నది. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వేదికగా జరిగిన పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావడంతో గ్రేటర్ గులాబీ శ్రేణుల్లో మరింత రెట్టింపు ఉత్సాహం నెలకొంది. గడిచిన మిగతా 2 లో

రాష్ట్రపతి భవన్‌లో...

## పద్మ అవార్డుల ప్రదానం..

పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణ, అజిత్‌కుమార్



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను ప్రదానం చేశారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి కేంద్ర ప్రభుత్వం జనవరిలో పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. 139 మందికి కేంద్ర ప్రభుత్వం పురస్కారాలను మిగతా 2 లో

# సంపాదకీయం

## కాళ్ల బేరానికి పాకిస్తాన్

భారత్ వైఖరితో తర్జనభర్జన అవుతున్న పాకిస్తాన్.. ఉగ్రదాడిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ సంచలన కామెంట్స్ చేస్తోంది. తమ పాత్రేమీ లేదంటూ ఒకరోజు.. యుద్ధానికి సిద్ధమంటూ మరోసారి వ్యాఖ్యలు చేస్తూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా.. పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. తాజాగా.. పహల్గామ్ ఉగ్రదాడి వ్యవహారంలో రష్యా, చైనా జోక్యం చేసుకోవాలని కోరారు. భారత్ అబద్ధం చెబుతోందా?.. తాము వాస్తవాలు మాట్లాడుతున్నామా?.. అనే అంశాలను వెలికితీసేందుకు దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయొచ్చని ఖవాజా ఆసిఫ్ విజ్ఞప్తి చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్– పాకిస్థాన్ సంయమనం పాటించాలని.. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చైనా కృషి చేస్తుందని వెల్లడించింది. అదేసమయంలో.. ఉగ్రవాదంపై పోరాటం అన్ని దేశాల ఉమ్మడి బాధ్యత అని స్పష్టం చేసింది. ఇప్పటికే.. పహల్గామ్ ఉగ్రదాడిని అమానవీయ చర్యగాపేర్కొంది డ్రాగన్.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయిపహల్గాం ఉగ్రదాడి భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసింది. దీని పర్యవసానంగా అటారీ?వాఘా సరిహద్దు మూసివేతతో సామాన్యుల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు, అలాగే 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. ఈ ఉద్రిక్తతలు వివాహాలు, కుటుంబ సంబంధాలు, మరియు సాంస్కృతిక బంధాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఫలితంగా, రెండు దేశాల మధ్య దౌత్య చర్చలు స్తంభించాయి, మరియు అటారీ?వాఘా సరిహద్దు మూసివేయబడింది, ఇది రెండు దేశాల పౌరుల ప్రయాణాలను తీవ్రంగా ప్రభావితం చేసింది.ఉద్రిక్తతల నేపథ్యంలో, మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు వాఘా సరిహద్దు ద్వారా పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరిలో గురువారం 100 మంది, శుక్రవారం 300 మంది, శనివారం పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2025 ప్రసార బృందంలోని 23 మంది భారతీయులు ఉన్నారు. అదే విధంగా, 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. అయితే, దీర్ఘకాలిక వీసాలు, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా కార్డులు, లేదా 'రిటర్న్ టు ఇండియా' స్టాంపులు కలిగిన వారిని సరిహద్దు దాటనివ్వకుండా అధికారులు నిరాకరించారు.సరిహద్దు మూసివేత భారత సంతతి కలిగిన విదేశీ పౌరులను కూడా ప్రభావితం చేసింది. పాకిస్థాన్‌లోని నాన్కానా సాహిబ్‌లో నివసిస్తున్న ఒక కెనడియన్ సిక్కు కుటుంబం వాఘా సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా, భారత ఇమ్మిగ్రేషన్, భద్రతా అధికారులు అడ్డుకున్నారు. వారిని దుబాయ్ ద్వారా విమాన మార్గంలో ప్రయాణించమని సూచించారు. ఈ ఆంక్షలు సిక్కు యాత్రికులు, కుటుంబ సందర్శనల కోసం పాకిస్థాన్‌కు వెళ్లే వారిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.సరిహద్దు మూసివేత భారత్?పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాహ సంబంధాలను దెబ్బతీసింది. రాజస్థాన్‌లోని బర్మేర్‌కు చెందిన షైతాన్ సింగ్ మరియు పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌కు చెందిన కేసర్ కన్వర్ మధ్య నాలుగేళ్ల క్రితం నిశ్చయమైన వివాహం, వీసా సమస్యల కారణంగా ఇప్పటివరకు జరగలేదు. ఫిబ్రవరి 28, 2025న వీసాలు మంజూరై, ఏప్రిల్ 30న సింధ్‌లోని అమర్‌కట్‌లో వివాహం జరగాల్సి ఉండగా, సరిహద్దు మూసివేతతో ఈ వేడుక రద్దయింది. షైతాన్ సింగ్ కుటుంబం అటారీ?వాఘా సరిహద్దుకు చేరుకున్నప్పటికీ, ఆర్మీ అధికారులు వారిని అనుమతించలేదు, దీనితో కుటుంబం తీవ్ర నిరాశకు గురైంది.భారత్?పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే సోఢా రాజ్పుత్ సమాజం దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య వివాహ సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ సంబంధాలు సామాజిక మరియు సాంస్కతిక సమైక్యతకు చిహ్నంగా నిలుస్తాయి. అయితే, పహల్గాం ఉగ్రదాడి మరియు దాని ఫలితంగా సరిహద్దు మూసివేత ఈ బంధాలను దెబ్బతీశాయి. షైతాన్ సింగ్ కుటుంబం వంటి అనేక కుటుంబాలు తమ బంధుత్వాలను కొనసాగించలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.సరిహద్దు మూసివేత షైతాన్ సింగ్ కుటుంబాన్ని నిరాశపరిచినప్పటికీ, వారి వీసాల గడువు మే 12, 2025 వరకు ఉండటం ఒక చిన్న ఆశాకిరణాన్ని అందిస్తోంది. ఈ తేదీలోపు సరిహద్దులు తిరిగి తెరుచుకుంటే, వివాహ వేడుక జరిగే అవకాశం ఉంది. అయితే, ఈ ఆశ రెండు దేశాల మధ్య రాజకీయ ఒడిదొడుకులపై ఆధారపడి ఉంది.సరిహద్దు మూసివేత, కఠినమైన ఇమ్మిగ్రేషన్ ఆంక్షలు సామాన్య పౌరులకు, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లోని కుటుంబాలకు గణనీయమైన ఇబ్బందులను కలిగిస్తున్నాయి. వీసా గడువులు, ఓసీఐ కార్డులు, మరియు ఇతర పత్రాలపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సామాజిక సమైక్యతను కాపాడటానికి రెండు దేశాలు దౌత్య చర్చలను పునరుద్ధరించాలి. ఉగ్రవాదాన్ని నిరోధించడంతో పాటు, సామాన్య పౌరుల జీవితాలను రక్షించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం.

## ఫిషింగ్ హార్బర్ పనులు 57 శాతం...



ఇప్పటికే ఈ హార్బర్ పనులు దాదాపు 57 శాతం పూర్తయ్యాయని వివరించారు. కానీ కొన్ని కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందని చెప్పారు. దాదాపు రూ.3500 కోట్లతో ఈ తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను పూర్తి చేస్తున్నామని వివరించారు. ఈ హార్బర్ పూర్తయిన అనంతరం ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హర్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని స్పష్టం చేశారు. ఆ క్రమంలోనే పోర్టులు,ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై తాము ప్రతీ నెలా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని మంత్రి వివరించారు. ఇక సీ మౌత్ సమస్యను టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం.. అది మరో 45 రోజుల్లో వస్తోందన్నారు. ఆది వచ్చిన తర్వాత సీ మౌత్‌ను సైతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నంలోని జిల్లా కలెక్టరేట్‌లో ప్రధాని పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై మంత్రులు వంగలపూడి అనిత,కొల్లు రవీంద్ర,బిసి జనార్ధన రెడ్డి,వాసంశెట్టి సుభాష్‌తోపాటు జిల్లాలకు చెందని ఎమ్మెల్యేల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, బిసి జనార్ధన రెడ్డి మాట్లాడుతూ.. మే 2వ తేదీన జరిగే అమరావతి నిర్మాణ పునఃప్రారంభ పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారన్నారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిపై కుట్రలు చేశారని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకు మళ్లీ అమరావతి పనుల్ని వేగవంతం చేస్తున్నామన్నారు. రాష్ట్ర నాలు మూలాల నుండి ప్రజలు పెద్దఎత్తున ప్రధాని కార్యక్రమానికి తరలి రానున్నారన్నారు. కృష్ణా జిల్లా నుండి లక్ష మంది జనం వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. సభకు విచ్చేసిన ప్రజలకు అన్ని రకాల సదుపాయలు కల్పించేలా అధికారుల్ని సన్నద్ధం చేస్తున్నామని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు. గతంలో విశాఖ కేంద్రంగా ప్రధాని లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారన్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రులు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రజల రాజధాని మన రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నారని చెప్పారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు. మహిళలు ముందుకు వచ్చి రాజధాని కోసం పోరాటం చేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.గత సీఎం వైఎస్ జగన్.. వారిపై పోలీసులతో దారుణంగా దాడులు చేయించారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ అమరావతికి రావడం శుభపరిణామని చెప్పారు. రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రం ఉందని తెలిపారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి పునర్ నిర్మాణం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి అనిత పిలుపు నిచ్చారు.

## చెత్త సేకరణకు...

సవాల్‌తో కూడినదని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ ప్రతి రోజూ వస్తుందని చెప్పారు. ఏరోజు కారోజు ఈ చెత్తనంతా తొలగించాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వం 80 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిందని మంత్రి నారాయణ అన్నారు. ఈ చెత్తనంతా వచ్చే అక్టోబర్ 2వ తేదీ నాటికి తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ తెలిపారు. ప్రతి మూడో శనివారం స్వచ్ఛంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తూ స్వయంగా సీఎం చంద్రబాబు పాల్గొంటున్నారని గుర్తుచేశారు. స్వచ్ఛత ప్రాధాన్యం తెలిసేలా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజలకు అవగాహన ఎలా కల్పించాలి.. ఎలాంటి ప్రచారం నిర్వహించాలనే దానిపై అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడికి వెళ్తున్నా అక్కడ వ్యర్థాల విషయంలో ఆయా ప్రభుత్వాలు తీసుకున్న ఉత్తమ విధానాలను ఏపీలో అమలు చేసేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నాలుగు థీమ్‌లుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. చెత్తపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం, రీసైక్లింగ్‌పై చైతన్యం కలిగించాలని అన్నారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడవేసే అలవాట్లు మార్పు చేయడం లాంటివి చేపట్టాలని మంత్రి నారాయణ సూచించారు.

## కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న...

కొన్ని రోజులుగా రజతోత్సవం నేపథ్యంలో సన్నాహక సమావేశాలతో నియోజవర్గాలను గులాబీ మయం చేసి హోరెత్తించారు. ఈ క్రమంలోనే ఎల్కతుర్తి సభకు భారీగా శ్రేణులు తరలివెళ్లారు. పాతకేళ్ల పార్టీ ప్రస్థానం, పదేండ్ల పాలన, 16 నెలల కాంగ్రెస్ పాలన లోపాలపై కేసీఆర్ ప్రసంగించిన తీరును శ్రేణులను ఆకట్టుకున్నది. భవిష్యత్ పార్టీ కార్యాచరణపై పార్టీ అధినేత కేసీఆర్ శ్రేణులను దిశానిర్దేశం చేశారు. ఇదే జోష్‌తో మరింత ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముఖ్య నేతలు, శ్రేణులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. కేసీఆర్ ప్రసంగంతో మరింత ఆత్మ విశ్వాసం పెరిగిందని, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో పనిచేస్తామని శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**గులాబీ మయంగా వరంగల్ హైవే..**

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లిన వాహనాలతో వరంగల్ హైవే గులాబీమయంగా మారింది. ఆదివారం ఉదయం నుంచి నగరంలోని నలుమూలల నుంచి వచ్చిన వాహనాలు ఉప్పల్ చౌరస్తా మీదుగా వరంగల్‌లో హైవేలోకి ప్రవేశించాయి. సభకు వెళ్లే వాహనాలతో ఉప్పల్ నుంచి భువనగిరి వరకు వాహనాలు బారులు తీరాయి. ఎటూ చూసిన హైవేపై జై కేసీఆర్ నినాదాలు మారుమోగాయి. వివిధ ప్రాంతాల నుంచి ఈ రూట్‌లో వరంగల్ సభవేదిక వద్దకు ప్రయాణం సాగించిన పార్టీ శ్రేణులు సాధారణ వాహనదారులకు ఎక్కడికక్కడ రూట్ క్లియర్ చేస్తూ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.వేల సంఖ్యలో వాహనాలతో ఈ హైవే కిక్కిరిసిపోవడంతో నెమ్మదిగా వాహనాలు ముందుకు కదుల్తూ వెళ్లాయి.

## ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని...

రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

## అంగన్‌వాడీల ద్వారా కిషోర బాలికలకు...

కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి. ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసుకునే వారికి ఆర్థిక చేయూతనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను ప్రభుత్వమే చేయిస్తుంది. అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు చేయాలి. రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. కుటుంబంలో దివ్యాంగులుంటే వారి పేరు మీదే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, మరింత రుచి కరంగా మార్చేందుకు ఎన్ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణులతో కమిటీ వేశాం. వారి నివేదిక ఆధారంగా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ, చిరుధాన్యాల పట్టీలు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం చేస్తున్నాం. టేక్ హెూమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా.. ఆ ఇండ్లను అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలి. కిశోర బాలికలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. వారికి కూడా పౌష్టికాహారంపై అవగాహన పెంచాలి. మహిళల్లో ఎనిమియాను ఐదు శాతం తగ్గించేల చర్యలు చేపట్టాలి. ప్రతి మండలంలో కనీసం 3 అంగన్‌వాడీ భవనాలను నిర్మించే పనులను ప్రారంభించాలి.' అని అధికారులకు సూచించారు.

## ఓర్వకల్లులో...

గూగుల్ కూడా విశాఖకు రాబోతోందని ఆయన వెల్లడించారు. ఇప్పటికే నగరంలో స్టీల్ ప్లాంట్ ఉందని గుర్తు చేస్తూ, అనకాపల్లిలో ప్రముఖ ఉక్కు సంస్థ ఆర్సెల్లార్ మిట్టల్ సుమారు లక్ష కోట్ల రూపాయల భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చిందని తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. సీమలోనూ స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లాలోని లేపాక్షి నుంచి కర్నూలు జిల్లా ఓర్వకల్లు వరకు విస్తరించి ఉన్న ప్రాంతాన్ని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ వంటి కీలక రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆయన వివరించారు. భవిష్యత్తు డ్రోన్ టెక్నాలజీదేనని నొక్కిచెప్పిన చంద్రబాబు, ఓర్వకల్లులో ప్రత్యేకంగా డ్రోన్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అమలవుతున్న 'మేకిన్ ఇండియా' కార్యక్రమం ద్వారా దేశ హార్డ్‌వేర్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఈ రంగం విలువ 130 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, భవిష్యత్తులో 500 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను తయారుచేసే స్థాయికి భారత్ చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి ఫలాలను రాష్ట్రానికి కూడా అందిస్తామని చంద్రబాబు తెలిపారు.

**విట్ విద్యార్థుల ప్రశ్నలు– సీఎం సమాధానాలు**

అమరావతిలో అభివృద్ధి పనులు, రాష్ట్రంలో కొత్త విద్యా సంస్థల ఏర్పాటు, ఐటీ, ఏఐ వినియోగంపై విట్ విద్యార్థులు పలు ప్రశ్నలు అడగ్గా ముఖ్యమంత్రి వాటికి సమాధానం చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతో పాటు పేదరికం రూపుమాపడం, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని సీఎం చెప్పారు. ఎన్టీఆర్, అంబేద్కర్, కలామ్ వంటి వారంతా సాధారణ స్థాయి నుంచి వచ్చినవారేనని మహనీయుల స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న మార్గంలో రాణించాలని అన్నారు. రాజకీయాలను తాను సేవా మార్గంలోనే చూశానని అన్నారు. రాత్రికి రాత్రే జాక్ పాట్ కొట్టేయాలనుకోవడం అత్యాశే అవుతుంది. జీవితంలో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన వారికి తిరుగుండదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



## ఉగ్రదాడిపై నోటికొచ్చింది...



తక్కువ చేసేలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని, అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ తమ సొంత పార్టీ నేతలను నియంత్రించలేరా..? అని రవిశంకర్ ప్రసాద్ ప్రశ్నించారు. ఉగ్రదాడి తర్వాత ప్రపంచం మొత్తం భారత్‌కు మద్దతుగా నిలిచిందని, కానీ మనలో ఉన్నవారే మనకు వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. జాతీయ ఐక్యతపై కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్న మాటలన్నీ ఉత్తివేనా..? అని ఎద్దేవా చేశారు. ఉగ్రవాదులు ప్రజలను చంపే ముందు వారి మతం గురించి అడిగి ఉండరని కర్ణాటక మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఉగ్రదాడితో తనకు సంబంధం లేదని పాకిస్థాన్ చెబుతున్నా సింధూ జలాలను ఆపివేయడం సమంజసం కాదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత సైఫుద్దీన్ సోజ్ ఇటీవల వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌లో తాగునీటి అవసరాలకు, వ్యవసాయానికి నీరు చాలా ముఖ్యమని, సింధూ జలాలను పాక్‌కు మళ్లించకపోతే పంజాబ్, జమ్మూకశ్మీర్ పూర్తిగా మునిగిపోతాయని ఆయన అన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ప్రియాంకాగాంధీ భర్త రాబర్ట్ వాద్రా మొదలైన కాంగ్రెస్ నేతలు పాక్‌కు మద్దతుగా వ్యాఖ్యలు చేయడంతో దేశవ్యాప్తంగా వారిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో హైకమాండ్ నేతలను కంట్రోల్‌లో పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చింది.

## రాష్ట్రపతి భవన్‌లో...



ప్రకటించింది. ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషన్, 113 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. వైద్యరంగంలో దువ్వూరి నాగేశ్వర్‌రావుకు పద్మభూషణ్, ప్రజా వ్యవహారాల కేటగిరిలో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ తెలంగాణ నుంచి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా దువ్వూరి నాగేశ్వర్‌రావు పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. అలాగే, చిత్ర పరిశ్రమ నుంచి నందమూరి బాలకృష్ణ, తమిళ నటుడు అజిత్ కుమార్, అరిజిత్ సింగ్‌తో పాటు పలువురు ప్రముఖులు రాష్ట్రపతి నుంచి పద్మ అవార్డులను అందుకున్నారు.

## చేజారుతున్న మున్సిపల్ పీఠాలు

అనంతపురం : ఏపీలో ఉన్న మున్సిపల్ పీఠాలన్నీ ఒక్కొక్కటిగా కదిలిపోతూ కూటమిఖాతాలో చేరిపోతున్నాయి. అలా వైసీపీ మున్సిపల్ పీఠాలను చేతులారా చేజార్చుకుంటోంది. అధికారం ఉన్నప్పుడు స్థానిక సంస్థల్లో గెలవడం ఈజీనే అనుకున్న వైసీపీకి..అధికారంలో కోల్పోయిన తర్వాత వాటిని నిలబెట్టుకోవడం కష్టమవుతుందట. రాష్ట్రంలో వరుసగా మున్సిపాల్టీలను చేజార్జుకుంటున్న వైసీపీ..తాజాగా శ్రీసత్యసాయి జిల్లా కదిరి మున్సిపాల్టిని కూడా చేజార్చుకుంది.నిన్నటి వరకు ఇక్కడ తిరుగులేని ఆధిక్యంతో ఉన్న మున్సిపల్ ఛైర్ పర్సన్ నజీమున్నీసా..ఇప్పుడు మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ అయ్యారు. భారీ ఆధిక్యం ఉండి కూడా?వైసీపీ బలహీనతలు, ప్రస్తుతం అక్కడున్న ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ దూకుడు కలగలిపి. కొంపముంచిందన్న టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.కదిరి మున్సిపాల్టీలో 36 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో వైసిపి 31 స్థానాల్లో గెలవగా, టిడిపి 5 స్థానాల్లో విజయం సాధించింది. సార్వత్రిక ఎన్నికల ముందే వైసిపికి చెందిన ఐదుగురు, ఒక ఇండిపెండెంట్ కౌన్సిలర్ టిడిపి గూటికి చేరారు. దీంతో మున్సిపల్ కౌన్సిల్లో టిడిపి బలం 11కి పెరిగింది. వైసిపికి 25 మంది మద్దతు ఉండగా వీరిలో 14మంది తిరుగుబాటు జెండా ఎగురవేశారుదీనికి ప్రధానమైన కారణంగా ఛైర్ పర్సన్ నజీమున్నీసా, ఆమె భర్త వ్యవహార తీరే అని అంతా అనుకుంటున్నారట. ఛైర్ పర్సన్ అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదంటూ సొంత పార్టీ కౌన్సిలర్లే అనేకసార్లు బహిరంగ విమర్శలు చేశారట. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో ఛైర్ పర్సన్ పై మరింత స్వరాన్ని పెంచారట. అంతే కాకుండా ఆమె రెండున్నరేళ్లకు పదవి నుంచి దిగి మరొకరికి అవకాశం ఇవ్వాల్సి ఉంది. కానీ అలా చేయకపోవడంతో స్వపక్షంలోనే విపక్షం తయారైందట.వైసీపీలో ఇంత గందరగోళ పరిస్థితులు ఉంటే ఇక్కడ సమన్వయకర్తగా ఉన్న మక్బూల్ ఏ మాత్రం పట్టించుకోలేదట. ఆయనపై కొన్ని భూ వివాదాలు ఉండడంతో కేసులు కూడా నమోదు కావడంతో అప్పటినుంచి అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారట. సరిగ్గా వైసీపీకి ఉన్న ఈ మైనస్సే కూటమికి బాగా కలిసొచ్చిందట. తెర వెనుక ఎమ్మెల్యే కందికుంటే ఈ మొత్తం వ్యవహారాన్ని నడిపించారట.కౌన్సిలర్లను క్యాంపుకు తరలించి..పక్కా వ్యూహంతో కథ నడిపించి..చివరకు ఛైర్ పర్సన్ ను దించి వేశారట. మొత్తం 25 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణానికి హాజరుకాగా..వైసీపీ ఛైర్ పర్సన్ పక్షాన నిలబడిన 11 మంది గైర్హాజరయ్యారు. 25 మంది ఛైర్ పర్సన్ కు వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఆమె పదవి నుంచి కోల్పోయారు. అయితే త్వరలోనే మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరగనుంది. వీటిని కూడా కైవసం చేసుకునేందుకు కూటమి పావులు కదుపుతోందట.వైసీపీ వైఫల్యాల కారణంగానే ఇక్కడ ఛైర్ పర్సన్ పీఠం చేజారిందంటూ జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యే కందికుంట లాంటి బలమైన నేత వేస్తున్న వ్యూహాలు చూసైనా వైసీపీ అధిష్టానం జోక్యం చేసుకొని ఉంటే బాగుండేదన్న టాక్ విన్పిస్తోంది. ఏది ఏమైనా వైసీపీ నుంచి మరో మున్సిపాల్టీ చేజారిపోయింది.ఇప్పటికే రాష్ట్రావ్యాప్తంగా మెజార్టీ మున్సిపాలిటీలను తన ఖాతాలో వేసుకున్న కూటమి?రాబోయే రోజుల్లో మిగిలిన మున్సిపల్ పీఠాలను కూడా తన ఖాతాలో కలిపేసుకునేందుకు ఇప్పటినుంచే ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ రాజకీయ వ్యూహాలకు పదును పెడుతోందట.

# సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైద్యుల కొరత తీర్చండి





వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 28: రోడ్లు,ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ కు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి. నియోజక వర్గ కేంద్రమైన సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైద్యుల కొరతను తీర్చా లని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను కోరారు. సోమ వారం ఉదయం తిరుపతిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి,సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని ఈ మేరకు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గ మని, తమిళనాడు సరిహద్దుగా ఉన్న వెనుక బడిన ప్రాంతమని, ఇటువంటి ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కలెక్టర్ కు వివరించారు.ఇప్పటికే ఈ ఆస్పత్రిలో గైన కాలజిస్ట్, అనస్తీషియా వైద్య నిపుణుల పోస్టు ఖాళీగా ఉందన్నారు. దీనికి తోడు గా మరో సీనియర్ డాక్టర్ ను పుత్తూరుకు బదిలీ చేయడం దారుణమన్నారు. ఈ సమస్యపై తక్షణం స్పందించి సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఖాళీ డాక్టర్ల పోస్టులను గుర్తించి, సరిపడా వైద్యులను నియమించి,పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే ఆది మూలం కలెక్టర్ కు విన్నవించారు. నియో జకవర్గ అభివృద్ధిపై కలెక్టర్ కు వినతిసత్య వేడు నియోజకవర్గ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదయ్యపాలెం మండలం లో ఖాళీగా ఉన్న తహసీల్దారు పోస్టును భర్తీ చేయాల ని,సత్యవేడు టిటిడి కళ్యాణ మండపం నిర్మాణం పై తెలుగు గంగా ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ తో మాట్లాడి పనులు ప్రారంభిం చేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే, కలెక్టర్ ను కోరారు. నాగలాపురం – చిన్న పాండూరు మధ్య రోడ్డు అద్వాన స్థితిలో ఉందని కనీసం తాత్కాలికంగా అయిన మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టి అర్ధంతరంగా ఆగిపోయి న( ఈ ఏ పి)రోడ్డు పనులను ఎన్ఆర్ఈజీ ఎస్ పథకం ద్వారా చేపట్టాలని ఎమ్మెల్యే ఆదిమూలం కలెక్టర్ ను కోరారు.తన విన తులకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి నట్లు ఎమ్మెల్యే ఆదిమూలంవెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సత్య వేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ చిన్నా,శోభ, భూషణం, ధన ఉన్నారు.

## మున్సిపల్ చైర్మన్ గా ఎన్నిక కాబడ్డ వి. సెల్వరాజ్ కు .... డిక్లరేషన్ అందజేసిన కుప్పం ఆర్డీఓ



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 28: సోమవారం కుప్పం పట్టణములోని ఎంపీడీఓ కార్యాలయం లోని సమావేశ మందిరం నందు జరిగిన కుప్పం మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా కుప్పం మున్సిపల్ చైర్మన్ గా ఎన్నిక కాబడ్డ వి. సెల్వరాజ్ కు డిక్లరేషన్ అందజేసిన కుప్పం ఆర్డీఓ మరియు ప్రిసైడింగ్ అధికారి శ్రీనివాసరాజు.కుప్పం పురపాలక సంఘం ప్రత్యేక సమావేశం

## నూతన తహసిల్దార్ కి... ఘన స్వాగతం



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 28: పలమనేరు నియోజకవర్గం వీకోట మండలానికి తహసిల్దార్ వి. ఉదయ సంతోష్ బదిలీ పైన రావడంతో, రెవెన్యూ కార్యాలయంలోని మండల రెవెన్యూ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి పూలమాల దృశ్యాలతో సన్మానించి స్వీట్లు పంచి పెట్టినారు.కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయంలోని విఆర్వోలు, ఆర్ ఐ,సర్వేయర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన జపాన్ రాయబారి

## జపాన్ పరిశ్రమలకు అత్యంత అనువైన స్థావరంగా ప్రశంస



శ్రీసిటీ,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 28: భారత్ లోని జపాన్ రాయబారి ఒనో కెయిచి సోమవారం శ్రీసిటీని సందర్శిం చారు.గత నవంబర్ లో పదవీ బాధ్యత లు చేపట్టిన అనంతరం ఇది ఆయన మొట్టమొదటి శ్రీసిటీ పర్యటన. చెన్నైలో ని జపాన్ కాన్సుల్ జనరల్ తకహాషి మునియో, ఇతర అధికారులతో కలిసి పర్యటనకు విచ్చేయగ, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికారు. తొలిసారి శ్రీసిటీ సందర్శనే అజెండాగా జపాన్ రాయబారి ఇక్కడ పర్యటనకు రావడం తమకు గర్వంగా ఉందని ఈ సందర్భంగా డా. సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. రాయ బారికి శ్రీసిటీ ప్రగతిని వివరిస్తూ, 31 దేశా లకు చెందిన 235 కంపెనీలకు నిలయ మైన శ్రీసిటీ, దేశంలోని ప్రముఖ పారిశ్రామి క కేంద్రాల్లో ఒకటిగా పేర్కొన్నారు. జపనీస్ సంస్థలకు భారతదేశంలో రెండవ అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా ఆవిర్భవించింద న్నారు. భారీ కంపెనీలతో పాటు పలు అనుబంధ పరిశ్రమలతో శ్రీసిటీలోని బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవ స్థను ప్రధానంగా ఆయన దృష్టికితెచ్చారు. పరిశ్రమ, విద్య, సుస్థిరత మూలస్తంభాలు గా అభివృద్ధి నమూనాను పెంపొందించ డంలో శ్రీసిటీ నిబద్ధతను వెల్లడించారు. శ్రీసిటీ అభివృద్ధి, వ్యాపార అవకాశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన చర్చలు జరిపారు.జపాన్ పెట్టుబడులను ప్రోత్సహించడం లో కీలక పాత్ర వహించ డంతో పాటు ఇండో-జపాన్ ఆర్థిక సంబం ధాలను ముందుకు తీసుకెళ్లడంలో శ్రీసిటీ చేస్తున్న చురుకైన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. జపాన్ లోని హిరోషిమా, టొయామా, ఎహైమ్ ప్రాంతాల వ్యాపార ప్రతినిధులు ఇటీవలి శ్రీసిటీ సందర్శనల ను ఉటంకిస్తూ,జపనీస్ వ్యాపారవేత్తలకు శ్రీసిటీ అత్యంత అనువైన గమ్యస్థానంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.జపాన్ పెట్టుబడిదారులకు శ్రీసిటీ వ్యాపార అను కూలతలను సిఫారసు చేస్తానన్నారు. శ్రీసి టీలోని వివిధ జపనీస్ కంపెనీలకు చెంది న ఉన్నతాధికారులతో లంచ్ సమావేశం లో పాల్గొన్నారు.శ్రీసిటీ వ్యాపారాను కూల వాతావరణం,యాజమాన్య సహకారం పట్ల సంతృప్తివ్యక్తం చేసిన కంపెనీల ప్రతి నిధులు, తమ అభిప్రాయాలను, ఆలోచ నలను ఆయనతో పంచుకున్నారు. తద నంతరం స్థానిక డైకిన్,యూనిచార్మ్ పరిశ్రమలను సందర్శించి,అక్కడ ఉత్పత్తు లు ఇతర కార్యకలాపాలను పరిశీలించా రు. జపాన్ పెట్టుబడులకు శ్రీసిటీ అత్యం త ప్రాధాన్య గమ్యస్థానంగా ఎదుగుతోంద న్న అంశాన్ని రాయబారి సందర్శన మరిం త బలపరుస్తుంది. స్థానిక జపాన్ కంపెనీ లు వ్యక్తపరచిన అనుకూల భావన, భారత్ -జపాన్ సంబంధాలను మరింత బలోపేతం చేసి, శ్రీసిటీలో పెట్టుబడులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది.

## కుప్పం మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన సెల్వరాజ్ శుభాకాంక్షలు తెలియజేసిన .... చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 28: కుప్పం మున్సిపల్ చైర్మన్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో చైర్మన్ గా ఎన్నికైన సెల్వరాజ్ కు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. సోమవారం ఢిల్లీ నుంచి శు భాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం పనిచేసే వారికి తెలుగు దేశం పార్టీ సముచిత స్థానం కల్పించి, గౌరవిస్తుంది అనడానికి ఇదో నిదర్శనం అన్నారాయన.బీసీ వర్గాని కి చెందిన సెల్వరాజ్.., పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారుల సమ న్వయంతో కుప్పంపట్టణ అభివృద్ధికి కృషి చేసి, ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు , . ఆయన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా.. ప్రజలకు సేవలందించి, మున్సిపల్ చైర్మన్ పదవికి వన్నె తీసుకురావాలన్నారు.

## కుప్పం మున్సిపల్ చైర్మన్ గా ఎంపికైన సెల్వరాజ్ కు అభినందనలు తెలిపిన ... శాంతిపురం తెలుగుదేశం నేతలు





శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 28: కుప్పం నియోజకవర్గం మున్సిపల్ చైర్మన్ పదవిని సోమవారం టిడిపి పార్టీ కైవసం చేసుకుంది. చైర్మన్ పదవికి తెదేపా కౌన్సి లర్లు దాము,సోము పోటీ పడగా చివరికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సీల్డ్ కవర్లో వన్యకుల క్షత్రియ కులానికి చెందిన సెల్వ రాజును ఎంపిక చేయగా ముఖ్యమంత్రి నిర్ణయానికి అందరూ తలగ్గారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గా ఎంపికైన సెల్వ రాజును తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నంతో కలిసి శాంతి పురంమండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు మాజీ వైస్ ఎంపీపీ నంది గమ్ఉదయ్ కుమార్, చంద్ర, ఆర్ఎస్ మనీ ,ఈ రమేష్,ఎన్. శివ,ఉయాల జయరామిరెడ్డి,ఎ.ఎం.సీ.నాగరాజు, జయరాజు,బసవరాజు,కుమార్, మండలంలోని అన్ని పంచయతీల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మరియు మహిళా నాయకురాలు అనసూయ, సుగుణమ్మ, శ్యామలమ్మ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని కుప్పంలో నిర్వహించిన ర్యాలీ లో పెద్ద ఎత్తున పాల్గొని మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు ను సత్కరించి అభినందించారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగానందమూరి బాలకృష్ణ కు .... పద్మభూషణ్ పురస్కారం




ఢిల్లీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 28: రాష్ట్రపతి భవన్?లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు నందమూరి బాలకృష్ణ. తెలుగువారి సంతకం పంచెకట్టులో, కరతాళ ధ్వనుల మధ్య నందమూరి తేజం బాలయ్య గౌరవంగా పురస్కారం స్వీకరించారు.

# వి.కోట జడ్పీ హైస్కూలు ..... 1998-99 పదవ తరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనం.



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 28: పలమనేరు నియోజకవర్గం వీకోట మండలం,ఒకటి కాదు రెండు కాదు.ఇరవై ఏడు సంవత్సరాల తర్వాత ఒక పాఠశాల లో చదివిన పిల్లలు మళ్లీ ఒకచోట చేరి ఆహ్లాదంగా, ఉల్లాసంగా తమ అనుభూ తులు పంచుకున్నారు.చిత్తూరు జిల్లా వి.కోట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(అప్పట్లో ఉమ్మడి పాఠశాల)లో 1998-1999 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు మళ్లీ సుదీర్ఘ విరామం, 27 సంవత్సరాల తర్వాత ఒకచోట కలిశారు. ఆదివారం స్థానిక దుర్గామాత కళ్యాణ మండపంలో అప్పటి విద్యార్థిని,విద్యార్థులు కలిసి ఆనాటి మధురస్మృతులను స్మరించుకు న్నారు.అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను నిర్వాహక కమిటీ ఇళ్లకు వెళ్లి స్వయంగా పూర్వ మిత్రుల కలయిక కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. విద్యార్థుల ఆహ్వానం మేరకు సుదూర ప్రాంతాల నుంచి ప్రియ శిష్యులను చూసేందుకు వచ్చి, శిష్యుల ఆతిథ్యాన్ని స్వీకరించారు. విద్యార్థుల చిన్ననాటి ముచ్చట్లు,వెలకట్టలేని మధు రానుభూతులు,ఆటపాటలు మొదలైన కార్యక్రమాలతో సమయాన్ని ఉత్సాహం గా గడిపారు. ఉపాధ్యాయులు మాట్లా డుతూ అనాటి విద్యార్థులలో క్రమశిక్షణ, సమయపాలన ,నైతిక విలువలు మెరుగ్గా ఉండేవని, ఏ విద్యార్థికైనా లక్ష్య సాధనకు సహనం,పట్టుదల అవసరమని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యా యులు,మాజీ మండల విద్యాశాఖ అధి కారి బి. ఆర్ముగం,మ్యాథ్స్ ఉపాధ్యాయు లు బి.ఎన్ కంద్రిగ ఎంఈవో మునిసు బ్రహ్మణ్యం ,తెలుగు ఉపాధ్యాయులు అప్పయ్య, సోషియల్ ఉపాధ్యాయులు జైజానకి ,హిందీ ఉపాధ్యాయులు సాహెబ్ పీరాంసాబ్ ,ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ రెడ్డి,తెలుగు పండిట్ ప్రసాద్ శర్మ ,మ్యాథ్స్ ఉపాధ్యాయులు శ్రీధర్, మాజీ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిదేవి, జానకిరామయ్య, డ్రాయింగ్ మాస్టర్ సుబ్ర హ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. విద్యా ర్థులు వారి గురించిన స్వీయ పరిచయా న్ని తెలుపుతూ గురువులతో తమకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. అనంతరం గురువులకు విద్యార్థులు దుశ్శాలువలతో ఘనసన్మానం చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కార వేదికలో వినతులు స్వీకరించిన కలెక్టర్ సుమిత్ కుమార్, పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమర నాథ్ రెడ్డి



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 28: సోమవారం చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు మందిరం లో పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధి లోని ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో భాగంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమర నాథ్ రెడ్డి,జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి,డి ఆర్ ఓ కె .మోహన్ కుమార్..ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్,పలమనేరు ఆర్డీఓ భవానీ,జెడ్పీ సీఈఓ రవి కుమార్ నాయుడు,పి ఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, డ్వామా పిడి రవికుమార్,డి పి ఓ సుధాకర్ రావు, డిఆర్డిఏ,ఐసిడిఎస్ పిడి లు శ్రీదేవి,వెంకటేశ్వరి,ఏపీ ఎస్ పి డి సి ఎల్ ఎస్ఈ ఇస్మాయిల్,ఏడి సర్వే జయ రాజ్,ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నరేంద్ర కుమార్,డి ఎల్ డి ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్,కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ ల పర్య వేక్షకులు,రెవెన్యూ డివిజన్ పరిధి లోని తహసీల్దార్లు,ఎం పి డి ఓ లు, ఇతర డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## బీజేపీ నేత నిషిద రాజుకు పుట్టిన రోజు.... శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 28: బీజేపీ నేత నిషిద రాజుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రికుమార్, బీజేపీ వెదురుకుప్పం మండల మాజీ అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా...... అమ్మవారి కల్యాణోత్సవం



వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 28: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం చవట గుంట మహాభారతం యజ్ఞంలో భాగంగా సోమవారం రోజు అంగరంగ వైభవంగా అమ్మవారి కళ్యాణంలో పాల్గొన్న భక్తులు మరియు ఈనాటి ఉభయ దాతలు పేట నీరజ రాధాకృష్ణారెడ్డి ధర్మకర్త, పాల్గొన్నారు.

# మేడే కార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి.



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 28: అన్నమయ్య జిల్లా పీలేరు మేడే అంతర్జా తీయ కార్మిక దినోత్సవం ఘనంగాజరుపు కోవాలని పీలేరు పంచాయతీ ఈవో వై గురుమోహన్,సర్పంచ్ హబీబ్ భాష పంచాయతీ కార్మికులకు పిలుపు నిచ్చా రు. పీలేరు పంచాయతీ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్మికులు, యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఈవో గురు మోహన్ సర్పం చ్ హబీబ్ భాష పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ కార్మికుల శ్రమను రోజుల తరబడి దోచుకుంటున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయి.ఈ చాకిరీ మేము చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎని మిది గంటలు పని దినం కోసం పోరాడ టం,చివరకు ప్రాణాలు సైతంతృణప్రాయం గా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటి మకు నిదర్శనంగా నిలబడి తమ డిమాం డ్ల కోసం ఎనిమిది గంటలు పని దినాలు కోరుతూ ఈ పోరాటం ద్వారా సాధించు కున్నారని, ఇది పారిశ్రామిక యుగం ఏర్ప డిన తర్వాత కలిగిన మార్పు అని అన్నా రు.ఎనిమిది గంటల పని దినాల కోసం కార్మిక వర్గ డిమాండ్లకు మద్దతుగా గొప్ప అంతర్జాతీయ ప్రదర్శన కోసం ఇది ఒక తీర్మానాన్ని ఆమోదించిందని 1886 మే 1న ప్రారంభమై నాలుగు రోజుల తర్వాత "హే మార్కెట్" వ్యవహారంలో ముగిసిన యునైటెడ్ స్టేట్స్ లో జరిగిన సార్వత్రిక సమ్మెను స్మరించుకోవడానికి అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ మే 1వ తేదీన ఎం చుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లికార్జున్ రెడ్డి సాంబ శివారెడ్డి పరమేశ పంచాయతీ కార్మికులు, వార్డు మెంబర్లు,కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఎత్తు సమస్యతో చాలా బాధ వేసేది.. సంక్రాంతికి వస్తున్నాం హీరోయిన్ స్టన్నింగ్ కామెంట్స్

ఇటీవల వెంకటేష్ ప్రధాన పాత్రలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇందులో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్‌లు కథానాయికలుగా నటించి అలరించారు. ఈ సినిమాతో మీనాక్షికి మంచి పేరు వచ్చింది. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత హిట్ 2 సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న ఈ అమ్మడు.. పలు ఇంటర్వ్యూలలో ఆసక్తికర విషయాలు తెలియజేస్తుంది. ఇటీవల ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభం గురించి, తన బాల్యం గురించి పలు ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేసింది మీనాక్షి చౌదరి. చిన్నతనంలో ఇతరులతో మాట్లాడేందుకు చాలా ఇబ్బంది పడేదానిని అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ కాలేజ్ రోజుల్లోనే నా ఎత్తు 6.2 ఉండేది. దాంతో చాలా మంది అమ్మాయిలతో పోల్చితే నేను చాలా ఎత్తుగా ఉండేదాన్ని. అందుకు నాకు చాలా మంది డిస్టెన్స్ మెయింటైన్ చేసేవారు. అప్పటలో నా ఎత్తు నాకు సమస్యగా మారేది. చాలా బాధ కూడా అనిపించింది. ఇక ఆర్మీ ఆఫీసర్ అయిన మా నాన్నకు ఆ విషయం గురించి చెప్తే నీ సమస్యను నువ్వే పరిస్కరించుకోవాలని సూచించారు. ఆ సమయంలో ఎక్కువగా బుక్స్‌ని స్నేహితుల మాదిరి చూశాను. బుక్స్ చదవడంతో పాటు అందాల పోటీల్లో పాల్గొన్నాను. ఆటలపై కూడా ఆసక్తి కలిగింది. ఇండస్ట్రీలో వచ్చిన ప్రతి ఆఫర్ సద్వినియోగం చేసుకున్నాను. సాధ్యం అయినంత వరకు కష్టపడి సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నించాను. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమా కారణంగానే నాకు ఖిలాడీ సినిమాలో నటించే అవకాశం దక్కింది. కనుక ఇండస్ట్రీలో ప్రతి చిన్న ఆఫర్ కూడా కచ్చితంగా ముందు ముందు కెరీర్ నిలదొక్కుకునేందుకు సహాయపడుతుందని నేను భావిస్తున్నాం. సీనియర్ హీరోలతో నటించడానికి నాకు ఎలాంటి సమస్యలేదు. అది ఒక జోనర్‌గా భావిస్తాను అని మీనాక్షి పేర్కొంది. ప్రస్తుతం ఈ అమ్మడు నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే.

## అంతా విషాదంలో ఉంటే.. నువ్వు వెకేషన్స్ తిరుగుతున్నావా.. రష్మీపై ట్రోలింగ్





ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ బుల్లితెర ప్రేక్షకులకి వినోదం పంచే యాంకర్ రష్మీ గౌతమ్. వచ్చి రానీ తెలుగులో ఆమె వేసే పంచ్‌లు, గ్లామర్ షోతో ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఎక్కువగా ఈటీవీలోనే షోస్ చేస్తూ అడపాదడపా సినిమాలలో మెరుస్తుంది. పర్యావరణ ప్రేమికురాలైన రష్మి గౌతమ్.. మూగజీవాల సంక్షేమం కోసం పాటు పడుతున్నారు. వీధుల వెంట ఉండే కుక్కలు, ఇతర జంతువులకు ఎవరైన హాని కలిగిస్తే ఏ మాత్రం ఊరుకోదు. గట్టిగా తన వాయిస్ వినిపిస్తుంది. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మీ గౌతమ్.. ఏప్రిల్ 18న తనకు శస్త్ర చికిత్స అయ్యిందని పేర్కొన్నారు. విపరీతమైన బ్లీడింగ్, భుజం నొప్పితో ఇబ్బంది పడ్డానని.. గర్భాశయంలోని గడ్డలను ఆపరేషన్ చేసి వైద్యులు తొలగించినట్టు కూడా రష్మీ పేర్కొంది. వైద్యుల సూచన మేరకు రష్మీ మూడు వారాల పాటు విశ్రాంతి తీసుకొని ఇప్పుడు వెకేషన్‌కి వెళ్లింది. మండుటెండల్లో సేద తీరేందుకు ఇండోనేషియాలోని బాలీకి స్నేహితులతో కలిసి వెళ్లారు. పలు ప్రాంతాలలో చక్కర్లు కొడుతూ తెగ ఎంజాయ్ చేస్తుంది. అయితే వెకేషన్‌లో ఉన్నా కూడా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్స్ ఇచ్చిన మందులని వేసుకుంటున్నట్టు పేర్కొంది. అయితే రష్మీ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతుండగా, వాటిపై ఒక్కొక్కరు ఒక్కో మాదిరిగా కామెంట్ చేస్తున్నారు. ఓ నెటిజన్ అయితే రష్మీపై ఫుల్ సీరియస్ అయ్యారు. పహల్గామ్ దాడి ఘటనతో దేశమంతా విషాదంలో ఉంటే వెకేషన్ కు వెళతావా? అంటూ ఆమెని ట్రోల్ చేస్తున్నారు. దానికి రష్మీ గౌతమ్ అదిరిపోయే కౌంటర్ కూడా ఇచ్చింది. ప్రస్తుతం నేను బాలిలో ఉన్నా. నా సంస్కృతి, సంప్రదాయాలకు ఈ దేశం ఎంతో దగ్గరగా ఉంటుంది కాబట్టే ఇక్కడికి వచ్చాను. ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఇది రెండు నెలల క్రితమే ప్లాన్ చేసిన వెకేషన్. పుట్టినరోజుకు ప్రతి ఏడాది ఏదో ఒక ప్రాంతానికి టూర్‌కు వెళ్లడం నాకు ఇష్టం. అందుకే ఇక్కడకు వచ్చాను. శస్త్రచికిత్స నుంచి నేను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నా అంటూ రష్మీ తనదైన శైలిలో బదులు ఇచ్చింది.

## కేసీఆర్ సభలో మెరిసిన అల్లు అర్జున్ ఫ్లెక్సీలు.. తగ్గేదే లే అంటున్న ఫ్యాన్స్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రేజ్ అంతకంత పెరుగుతూ పోతుంది. ఒకప్పుడు ఇతను హీరో ఏంట్రా అని విమర్శించిన వారు ఇప్పుడు అతనిని ఆకాశానికి ఎత్తేస్తున్నారు. రోజురోజుకి బన్నీ క్రేజ్ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఇటీవల వచ్చిన పుష్ప 2 చిత్రంతో బన్నీ ఎలాంటి రికార్డ్స్ క్రియేట్ చేశాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పుష్ప2 తర్వాత బన్నీ క్రేజ్ విశ్వవ్యాప్తం అయింది. సభలు, ఆటలు, ఈవెంట్స్ ఇలా ప్లేస్ ఏదైన సరే బన్నీ అభిమానులు ఆయన ఫ్లెక్సీలతో సందడి చేస్తున్నారు. తాజాగా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం మనకు తెలిసిందే. బీఆర్ ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం భారీగా తరలివెళ్లిన విషయం తెలిసిందే. అయితే, ఈ రజతోత్సవ సభలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప ఫ్లెక్సీలు దర్శనమివ్వడం చర్చనీయాంశం అయింది. సభలో అల్లుఅర్జున్ ఫ్లెక్సీలతో బీఆర్ఎస్ శ్రేణులు సందడి చేశాయి. ఓ వైపు కేసీఆర్, మరోవైపు బన్నీ ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. "కేసీఆర్ అంటే పేరు కాదు.. కేసీఆర్ అంటే బ్రాండ్.. తగ్గేదేలేష అంటూ ఆ ఫ్లెక్సీలపై రాసుకొచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అల్లు అర్జున్ అభిమానులు తెగ వైరల్ చేస్తున్నారు. ఇవి చూసిన అల్లు అర్జున్ అభిమానులు అది మన హీరో క్రేజ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇక టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్ లో ఓ మూవీ తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఎప్పటి నుంచో ప్రాజెక్టు గురించి వార్తలు వస్తుండగా.. రీసెంట్ గా బన్నీ బర్త్ డే స్పెషల్ గా అనౌన్స్మెంట్ వచ్చింది. సన్ పిక్చర్స్ సంస్థ ఆ సినిమా విషయాలు పంచుకుంటూ వీడియో షేర్ చేసింది. వీడియో చూశాక ఈ మూవీ భారీ స్కేల్‌లో రూపొందుతుందని అందిరికి అర్ధమైంది. ఫ్యాన్స్ ఊహలకు అందని రీతిలో మూవీ ఉంటుందని తెలుస్తుంది.. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నట్లు క్లియర్ గా అర్ధమవుతుంది.




OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036